క్లుప్తంగా

యూరియా మోతాదు మించి వాడొద్దు

వనపర్తి రూరల్: రైతులు యూరియా మోతాదు మించి వాడరాదని జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులుగౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని చిమనగుంటపల్లిలో ఫర్టిలైజర్ గోదాంలో యూరియా నిల్వలను జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీ చేశారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.యూరియా మొతాదు మించి వాడరాదని వారికి సూచించారు.కార్యక్రమంలో ఏఓ కురుమయ్య, సీఈఓ గోపాల్, డైరెక్టర్ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

వీపనగండ్ల: అనారోగ్యానికి గురైన నలుగురికి మండల కేంద్రంలో రూ.లక్ష 50 వేల విలువ గల సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాను తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి

వీపనగండ్ల: ప్రభుత్వ నిబంధనలను అనుసరించి బాలికలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల స్పెషలాఫీసర్ లక్ష్మప్ప, ఎంపీడీఓ శ్రీనివాసారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు వెనుకబడ్డ బాలికలపై ప్రత్యేకశ్రద్ధ వహించి విద్యలో ప్రతి ఒక్కరూ రాణించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జిల్లా మానిటరింగ్ అధికారి మహానంది, ఎస్‌ఓ అరుణ, పంచాయతీ కార్యదర్శి రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

బైక్‌–ఆటో ఢీకొని.. ఇద్దరికి గాయాలు

పాన్‌గల్: బైక్‌ను ఆటో ఢీ కొని ఇద్దరికి గాయాలైన సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకున్నది. హెచ్‌సీ యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కేతేపల్లి గ్రామానికి చెందిన శివకుమార్, సోదరి కవితతో కలిసి బైక్‌పై వనపర్తికి వెళ్తున్నారు. వెంగళాయిపల్లి ప్రాథమిక పాఠశాల సమీపంలో వనపర్తి నుంచి ఎదురుగా ఆటో అతివేగంగా నడుపుతూ బైక్‌ను ఢీ కొనడంతో శివకుమార్, కవిత కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. అజాగ్రత్తగా ఆటోను నడిపి ప్రమాదానికి కారణమైన డ్రైవర్ ముష్టికార్తీక్‌పై చర్యలు తీసుకోవాలని శివకుమార్ ఫిర్యాదు చేశారు. కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ పేర్కొన్నారు.

రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి



పాన్‌గల్: రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకంపై దృష్టి సారించాలని ఏడీఏ తిప్పేస్వామి అన్నారు. బుధవారం మండలంలోని దావాజిపల్లి గ్రామంలో కృషివిజ్ఞాన కేంద్రం మదనాపురం ఆధ్వర్యంలో చిన్న, సన్నకారు రైతుల జీవనోపాధి భద్రత, సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో కేవీకే శాస్త్రవేత్త భవానితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. అధునిక వ్యవసాయ పద్దుతులు, పప్పుదినుసుల పంటలు, నూనెగింజలు, ఇతర వాణిజ్య పంటల సాగు,సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో సేంద్రియ ఎరువులతో రైతు ఎల్లపు రమేశ్ సాగు చేసిన పసుపు, అల్లం పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటయ్యయాదవ్,ఏఈఓ రైతులు పాల్గొన్నారు.

తెగుళ్ల నియంత్రణకు ముందస్తు చర్యలు

అమరచింత: వాతావరణ పరిస్థితుల కారణంగా పత్తిపంటకు తెగుళ్లు సోకే అవకాశాలు ఉన్నాయని రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి అరవింద్ కోరారు. మండలంలోని నాగల్‌కడ్మూర్ గ్రామంలో పత్తిపంటను బుధవారం సందర్శించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం పత్తిపంటల్లో రసంపీల్చు పురుగులైన పచ్చదోమ, పేనుబంక, తామరదోమ, తెల్లదోమలను గుర్తించడం జరిగిందన్నారు. రసంపీల్చేదోమల ఉధృతి వల్ల పసుపుపంట ఆకులు పచ్చ రంగులోకి మారడం, ముడుచుకొని పోవడం వంటి లక్షణాలు చూస్తుంటామన్నారు. వీటిని ఆరికట్టేందు ఎకరం పొలంకు 10 నీలం, తెలుపు రంగు జిగురు అట్టలు పెట్టుకోవాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా ఉధృతి ఎక్కువ అయినప్పుడు రసాయనిక మందులను పిచికారి చేసుకోవాల్సి ఉందని రైతులకు వివరించారు.కార్యక్రమంలో ఏఈఓ నందకిషోర్, చెన్నారెడ్డి, కేశవరెడ్డి, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

ఖర్చులు తక్కువ.. దిగుబడి ఎక్కువ



కొత్తకోట శివారులో వరి విత్తనాలను వెదజల్లుతున్న రైతు

- వెదజల్లే పద్ధతిలో అధిక లాభాలు
- కూలీల కొరత అధిగమించొచ్చు
- ఎకరాకు 10–15కిలోల విత్తనాలు

కొత్తకోట రూరల్: తక్కువ ఖర్చుతో పాటు కూలీల కొరతను అధిగమించేందుకు వరిలో వెదజల్లే పద్ధతిని ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. దీంతో వారు క్షేత్రస్థాయిలో అన్నదాతలను కలిసి వెదజల్లే పద్ధతి వల్ల కలిగే మేలును వివరిస్తున్నారు. ఇందులో మొలకెత్తిన విత్తనాలను నేరుగా దమ్ము లేపిన పొలంలో వెదజల్లుతారు. దీంతో నారుపోసే, నాటువేసే ఖర్చు ఆదా అవుతుంది. కూలీల కొరత సులువుగా అధిగమించవచ్చు. ఇప్పటికే వనపర్తి జిల్లాలో ఈ సాగు విధానంపై రైతులు అక్కడక్కడ ఆసక్తి కనబరుస్తున్నారు. ఎకరాకు నారు పోయడానికి 30 కిలోల విత్తనం వినియోగిస్తుండగా నేరుగా వెదజల్లే పద్ధతిలో ఎకరాకు 10 నుంచి 15 కిలోల విత్తనం మాత్రమే అవసరం పడుతుంది. జిల్లావ్యాప్తంగా ఈ వానాకాలంలో 1.90 లక్షల ఎకరాల్లో వరిసాగు చేస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. మృగశిరకార్తె గత నెల 8 నుంచి ప్రారంభమైంది. దీంతో సాగు పనులతో రైతులు బిజీగా గడుపుతున్నారు. ఈ సారి ఎక్కువగా 90 శాతం సన్నరకం వరి వైపే మొగ్గు :

ఎకరాకు రూ.8 నుంచి రూ.10 వేల వరకు ఆదా..

వెదజల్లే పద్ధతిలో సాగుచేసిన పంట 7 నుంచి 10 రోజుల ముందుగానే కోతకు వస్తుంది. నారు పెంచడం నాట్లు వేయించే పనులు ఉండవు. ఈ లెక్కన కనీసం ఎకరాకు రూ.8 వేల నుంచి రూ.10 వేల వరకు ఖర్చు రైతుకు ఆదా అవుతుంది. 10 నుంచి 15 శాతం దిగుబడి ఎక్కువ వస్తుంది. ఈ సాగు విధానానికి సమస్యాత్మక నేలలు తప్ప వరి సాగు చేసే అన్నిరకాలా నేలలు అనుకూలమే. వెదజల్లే ముందు విత్తనాలను 24 గంటలు మండె కట్టాలి. మొలకెత్తిన తర్వాత దమ్ము చేసిన పొలంలో వెదజల్లాలి. విత్తనం జల్లే ముందు పొలం ఎత్తువంపులు లేకుండా చూసుకోవాలి. నీరు ఎక్కువగా నిల్వ ఉండకూడదు.

కలుపు యాజమాన్యం..

కలుపు నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. విత్తిన 3 నుంచి 5 రోజుల మధ్య పైరజోసల్ప్యూరన్ ఇథైల్‌ను ఎకరాకు 80 నుంచి 100 గ్రాముల చొప్పున పొలంలో జల్లుకోవాలి. 15 రోజుల తర్వాత ఎరువులు అందించాలి. ఒకవేళ అక్కడక్కడ కలుపు ఉంటే కూలీలతో తీయించాలి. వేర్లను తాకించడం వల్ల మొక్క ఏపుగా పెరుగుతుంది. అదేవిధంగా రెండు బస్తాల యూరియాతో పాటు న్యానో యూరియా 500 మిల్లీ లీటర్లను జల్లితే 10 శాతం దిగుబడి అధికంగా వస్తుంది.

> **దిగుబడి ఎక్కువగా వస్తుంది**
>
> 
>
> వరిలో వెదజల్లే పద్ధతి ద్వారా ఖర్చుఆదాతో పాటు దిగుబడి సాధారణ సాగుతో పోలిస్తే ఎక్కువ వస్తుంది. రైతులు ఒకేసారి నాట్లు వేయడం వల్ల ఏటా కూలీల కొరత వేధిస్తోంది. దీనివల్ల నాట్లు ఆలస్యమవుతున్నాయి. వెదజల్లే పద్ధతిలో తక్కువ విత్తనాలను అనుకున్న సమయంలో జల్లుకోవచ్చు. రైతులకు ఈ పద్ధతిపై అవగాహన కల్పిస్తున్నాం.
>
> దామోదర్, ఏడీఏ, కొత్తకోట

ఆస్పత్రుల యాజమాన్యాలు నిబంధనలు పాటించాలి



వినతులపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

వనపర్తి: కొత్తగా వైద్య ఆసుపత్రులు, డయాగ్నొస్టిక్ సెంటర్లు పెట్టుకునే వారు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 నిబంధనలు ఖచ్చితంగా పాటించాల్సిందేనని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మెడికల్ రిజిస్ట్రేషన్ అథారిటీ జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ యాదయ్య, జిల్లావైద్యఆరోగ్య అధికారి శ్రీనివాస్ రెడ్డి, స్వచ్ఛంద సంస్థ నుంచి చిన్నమ్మ థామస్ పాల్గొని నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటిని అనుమతి మంజూరు చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇంచార్జి యాదయ్య, జిల్లా వైద్య అధికారి డా.శ్రీనివాస్, జిల్లా ఉప వైద్యాధికారి డా. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్య పెరగాలి

వనపర్తి రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం ఆయన పెబ్బేరు మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో జెడ్పీ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురళిగౌడ్, ఎంఈఓ జయరాములు, మహనంది, పాల్గొన్నారు.

ఎరువుల నిల్వ బోర్డులను ఏర్పాటు చేయాలి

వీపనగండ్ల: లైసెన్స్ పొందిన ఎరువుల దుకాణాల ఎదుట నిల్వ బోర్డులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్‌సురభి దుకాణాల యజమానులకు ఆదేశించారు. బుధవారం మండలకేంద్రంలోని ఎరువుల దుకాణాలు, ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాలలను సందర్శించారు.

భూ భారతి వినతులు పరిష్కరించాలి

భూ భారతి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరులోగా దరఖాస్తులను పరిష్కరించాలని ఆయన తహసీల్దార్ వరలక్ష్మిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ శ్రీనివాసులు, పీడీ సాయినాథ్‌రెడ్డి, మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, తహసీల్దార్ వరలక్ష్మీ, ఎంపీడీఓ శ్రీనివాసారావు, ఏవో అధికారి దాకేశ్వర్‌గౌడ్, జీహెచ్‌ఎం భానుప్రకాష్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఖిల్లాఘనపురం: సైబర్ నేరాలపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎస్సై జె.నరేష్ తెలిపారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద పలు విషయాలపై అవగాహన కల్పించారు.ఎవ్వరికి ఓటీపీ, ఏటీఎం పిన్ చెప్పరాదన్నారు. కార్యక్రమంలో పలువురు పోలీసులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారానికి అభినందనీయం

కొత్తకోట రూరల్: సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు యూనివర్సిటీ నుంచి శిల్పకళారంగంలో బైరోజు చంద్రశేఖర్ ప్రతిభా పురస్కారాన్ని అందుకోవడం అభినందనీయమని జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. పురస్కారం అందుకున్న చంద్రశేఖర్‌ను బుధవారం సత్కరించారు. కార్యక్రమంలో సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు శంకర్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ రాములు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్వోసీ అందజేత



ఖిల్లాఘనపురం: మండలంలోని వసురాంతండాకు చెందిన మన్యానాయక్ వైద్య పరీక్షల కోసం బుధవారం ఎమ్మెల్యే తూడిమేగారెడ్డి ఎల్‌ఓసి అందజేశారు. మాన్యానాయక్ అనారోగ్యానికి గురయ్యారు. మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యేను కలిసి ఆర్థికసాయం చేయాలని కోరారు. రూ.1.20 లక్షల ఎల్‌ఓసి మంజూరు చేయించి బుధవారం బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ సాయిచరణ్‌రెడ్డి, రవినాయక్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

పాన్‌గల్: ఉపాధ్యాయులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ అబ్రహంలింకన్‌కు వినతిపత్రం అందజేశారు. అన్ని క్యాడర్ల బదిలీలు, పదోన్నతులు షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలని, జీహెచ్‌ఎం, ఎస్‌ఏ, పీఎస్‌హెచ్‌ఎంల ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలన్నారు. జీఓ నెం.25ను సవరించాలని, ప్రతి పాఠశాలల్లో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని, అన్నిరకాలా పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, , పీఎస్‌హెచ్‌ఎంల పోస్టులను మంజూరు చేయాలని, శానిటేషన్ గ్రాంట్లు విడుదల చేయాలని, విద్యారంగంలో ఎన్‌జీఓల జోక్యాన్ని నివారించాలని డిమాండ్ చేశారు. ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వంలో విలీనం చేసి ఆయా టీచర్లకు ప్రమోషన్లు కల్పించాలని వినతిలో పేర్కొన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీటీఎఫ్ నాయకులు నారాయణ, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్‌నారాయణ, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మురళి, మండల నాయకులు మల్లేశ్‌కుమార్, అక్బర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్ ఆజాద్ పోరాటాలు మరువలేనివి

వనపర్తిటౌన్: చంద్రశేఖర్ ఆజాద్ స్వాతంత్ర పోరాటాలు మరువలేనివని మహనీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ రాజారామ్‌ప్రకాశ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఆజాద్ జయంతిని మహనీయుల స్ఫూర్తివేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆజాద్ పోరాటాలు నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఉత్తరయ్య, కవులు భూరోజు గిరిరాజాచారి, వ్యాఖ్యాత నరసింహాశర్మ, నాయకులు పెద్దిరాజు, మండ్ల దేవన్ననాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను నియమించండి

వీపనగండ్ల: మండల కేంద్రంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని వెంటనే నియమించాలని సీపీఎం, ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా కలెక్టర్ ఆదర్శ్‌సురభికి బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. బాలికల ఉన్నత పాఠశాలలో ముగ్గురు, బాలుర పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు లేరని కలెక్టర్‌కు విన్నవించగా అవసరమైన టీచర్లను నియమిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సీహెచ్ వెంకటయ్య పాల్గొన్నారు.

నిల్వనీటితో అనారోగ్యం

వనపర్తిటౌన్: నిల్వనీటితో అనారోగ్యానికి గురవుతారని ఎప్పుడు శుభ్రపర్చాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయా వార్డుల్లో 100 రోజుల కార్యాచరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి, డీఎంసీ బాలరాజు, సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ఆరుద్ర పూజలు

కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి స్టేజీ సమీపంలో శ్రీ దత్తకోటి లింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. శివుడికి జన్మనక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శివలింగానికి అర్చకులు పాలాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు.

నాణ్యమైన భోజనం అందించాలి

కొత్తకోట రూరల్: వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మున్సిపల్ ప్రత్యేక అధికారి స్వర్ణసింగ్ సూచించారు. బుధవారం కొత్తకోట పట్టణంలోని బీసీ బాలికల హాస్టల్‌ను మున్సిపల్ కమిషనర్ సైదయ్యతో కలిసి ప్రత్యేక అధికారి తనిఖీ చేశారు.



కొత్తకోటలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కమిషనర్, ప్రత్యేకాధికారి

వసతిగృహాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ

అమరచింత: మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహన్ని ఎంపీడీఓ శ్రీరాంరెడ్డి బుధదవారం రాత్రి సందర్శించారు. విద్యార్థుల గదులు, మరుగుదొడ్లు, బెడ్‌షీట్లను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వారివెంట వార్డెన్ చంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి

ఖిల్లాఘనపురం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయులు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని ఎంఈఓ జయశంకర్ అన్నారు. బుధవారం రోడ్డుమీదితండా, మల్కిమియాన్‌పల్లి అల్లమాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించారు. కార్యక్రమంలో సీఆర్‌పి, ఉపాధ్యాయులు ఉన్నారు.

కస్తూర్బా పాఠశాల తనిఖీ

మండలకేంద్రంలోని కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాలలతో పాటుగా కళాశాలను ప్రత్యేక అధికారి అంజయ్య బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధికారులు లలిత, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ తనిఖీ

కొత్తకోట రూరల్: పట్టణ సమీపంలో బుధవారం ఎస్సీ బాలుర హాస్టల్‌ను ఎంపీవో సుదర్శన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీవో వసతి గృహంలోని స్టోర్ రూంలో ఆహార పదార్థాల గడువు తేదీని, వంటగదిని తదితర వాటిని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని వార్డెన్ సంతోష్‌కుమార్‌కు సూచించారు.

మెనూప్రకారంభోజనం అందించాలి

పాన్‌గల్: హాస్టల్ విద్యార్థులకు మెనూప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీఓ గోవింద్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను ఆయన సందర్శించారు. కార్యక్రమంలో వార్డెన్ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి నరేశ్ పాల్గొన్నారు.

ఇబ్బందులు లేకుండా చూడాలి

మదనాపురం: విద్యార్థులకు ఇబ్బందులు లే కుండా చూడాలని తహసీల్దార్ జేకే మోహన్ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం తహసీల్దార్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ బెనర్జీ, ఆర్‌ఐ రాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని ఏర్పాటు చేయాలి

అమరచింత: మెను ప్రకారంగా కేజీబీవీ విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని మండల ప్రత్యేక అధికారి అఫ్జలుద్దీన్ అన్నారు. మండలంలోని పాంరెడ్డిపల్లె శివారులోని కేజీబీవీని బుధవారం సందర్శించారు. విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులకు నివేదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ నరసింహులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కోచింగ్ సెంటర్ సీజ్..

వనపర్తిటౌన్: అనుమతులు లేకుండా శ్రీ శ్రీనివాస విద్యాలయం పేరుతో నిబంధనలకు విరుద్ధంగా అక్షర కోచింగ్ సెంటర్‌ను నడుపుతున్నారని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు కోచింగ్ సెంటర్ ఎదుట బైఠాయించి బుధవారం ఎస్‌ఎఫ్‌ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎస్‌ఎఫ్, గిరిజన విద్యార్థి సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో విచారణ చేసి సీజ్ చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఆది, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి పవన్‌కుమార్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర శివనాయక్‌లు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని శ్రీ శ్రీనివాస విద్యాలయం పేరుతో నడుస్తున్న అక్షర కోచింగ్ సెంటర్ కొందరు విద్యాధికారుల అండదండలతో విరుద్ధంగా నడుపుతూ, పిల్లలకు సీట్ తెప్పిస్తామని వేలకు వేలు దండుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకుల నిరసనతో కదిలిన విద్యాధికారులు విచారణ జరిపి అక్షర కోచింగ్ సెంటర్‌ను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, పీడీఎస్‌యూ నాయకులు అనిల్, సూర్య, ప్రవీణ్ భాస్కర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఎండగట్టాలి



బొల్లారం నుంచి సీపీఐ మహాసభలకు తరలుతున్న నాయకులు



వనపర్తి నుంచి వాహనాల్లో బయలుదేరుతున్న నాయకులు

పాన్‌గల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరామ్ అన్నారు. ఆత్మకూర్‌లో నిర్వహిస్తున్న పార్టీ జిల్లా మహాసభలకు బుధవారం మండలకేంద్రంతో పాటు కేతేపల్లి, తెల్లరాళ్ళపల్లి, వెంగళాయిపల్లి, జమ్మాపూర్ గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడ్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ పోరాడుతుందన్నారు.మహాసభలకు ఆయా గ్రామాల నుంచి పార్టీకార్యర్తలు,కార్మికులు స్వచ్ఛందంగా తరలివెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రజాపోరాటాలతోనే సమస్యల పరిష్కారం

వనపర్తి రూరల్: ప్రజా పోరాటాలతో ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఐ పట్టణ కార్యదర్శి రమేశ్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ అన్నారు. బుధవారం ఆత్మకూర్‌లో జరిగే మహాసభలకు వెళ్లే వాహనాలకు అంబేద్కర్ చౌక్‌లో భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ జెండా ఊపి ప్రారంభించారు. నాయకులు, కార్యకర్తలు భారీగా మహాసభలకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరామ్, దంగు కురుమయ్య, పెంటయ్య, పెద్ద హనుమంతు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

శ్రమజీవుల కోసం నిరంతర పోరాటాలు

వీపనగండ్ల: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతర పోరాటాలు చేస్తామని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు, సీపీఐ జిల్లా కార్మిక సభ్యుడు వంక గోపాల్ అన్నారు. బుధవారం బొల్లారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆత్మకూరు పట్టణంలో జరుగుతున్న జిల్లా మహాసభలకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి అధికసంఖ్యలో కార్యకర్తలు మహాసభలకు వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కురువయ్య, చలమారెడ్డి, వేమన్న, కృష్ణయ్య, శివకుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

- ప్రభుత్వం ఫీజుల దోపిడీని అరికట్టాలి
- విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



వనపర్తిలో నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు



కొత్తకోటలో బంద్ నిర్వహిస్తున్న పాల్గొన్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

వనపర్తిటౌన్: రాష్ట్రంలో విద్యారంగ పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి పవన్‌కుమార్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా నాయకుడు వంశీ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులతో ర్యాలీగా రాజీవ్‌చౌక్ చేరుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు రామకృష్ణ, హరీష్, ప్రవీణ్, అశోక్, పీడీఎస్‌యూ, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

పాన్‌గల్: విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైనట్లు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకుడు కుమార్, కార్తీక్‌గౌడ్, డీఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కమలాకర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల, ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకటేష్, భాస్కర్, శివ, కార్తీక్, నరేష్, వెంకటేష్, చరణ్, ఉదయ్ పాల్గొన్నారు.

అమరచింత, ఆత్మకూర్: విద్యారంగంలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు నిర్వహించిన విద్యాసంస్థల బంద్ అమరచింత, ఆత్మకూర్ మండలాల్లో బుధవారం ఎస్‌ఎఫ్‌ఐ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పాఠశాలలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఆయాసంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డీఈఓ పోస్టులను భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవ, పీడీఎస్‌యూ మండల నాయకుడు రాజు,విజయ్, లతీఫ్, వెంకటేష్, మోహన్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం: ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల బంద్‌ను విజయవంతం చేయడం జరిగిందని జిల్లా ఉపాధ్యక్షుడు రాజవర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఏర్పడి 18 నెలలు పూర్తి కావొస్తున్న నేటివరకు విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో నాయకులు గణేష్, లక్ష్మణ్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌పేట: విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా బుధవారం డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విజయవంగా బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మహేష్ విలేకరులతో మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మహేశ్, లక్ష్మణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకుడు మొగిలి అన్నారు. అఖిలపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ బుధవారం విజయవంతమైంది. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుపతినాయక్, చిరంజీవి, ప్రశాంత్ వెంకటేష్, గణేష్, రాజు పాల్గొన్నారు.